పొన్నాల నివాసం వద్ద మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శానంపూడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, బూడిద భిక్షమయ్యగౌడ్, గెల్లు శ్రీనివాస్ తదితరులు

బీఆర్ఎస్‌లోకి పొన్నాల

III తరువాయి...

చెందిన నేతగా, తెలంగాణ తొలి పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన పొన్నాల లక్ష్మయ్య పెద్ద నాయకుడు అని కూడా చూడకుండా రేవంత్‌రెడ్డితో సహా కాంగ్రెస్ పార్టీ మొత్తం ఆయనను తీవ్రంగా అవమానించిందని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ఎన్ని పార్టీలు మారలేదు? అని సూటిగా ప్రశ్నించారు. రేవంత్ పార్టీలు మారొచ్చుగానీ ఇతరులకు తమ గౌరవాన్ని కాపాడుకోవటం కోసం పార్టీ మారితే తప్పా? అని నిలదీశారు. దిగజారుడు సంస్కృతి ఏ రాజకీయ పార్టీకైనా మంచిది కాదని అన్నారు. పొన్నాల వంటి సీనియర్ నేతను పట్టుకొని, సచ్చేముందు పార్టీ మారటం ఏమిటని రేవంత్ తిట్టడంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ కూడా నీతివాక్యాలు పలుకటం కాంగ్రెస్ పార్టీ సంస్కృతికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సమక్షంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీలో చేరి దశాబ్దాలపాటు పార్టీకి సేవ చేసిన సీనియరర్ నాయకుడిపై చేసిన వ్యాఖ్యలు రేవంత్ అహంకారానికి నిదర్శమని విమర్శించారు. పొన్నాల లక్ష్మయ్యను పార్టీలోకి ఆహ్వానించామని, ఆయన సీఎం కేసీఆర్‌తో సమావేశమైన తరువాత తన నిర్ణయాన్ని చెప్తామన్నారని పేర్కొన్నారు. పొన్నాల లక్ష్మయ్య ఇంటికి మంత్రి కేటీఆర్‌తో వెళ్లినవారిలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శానంపూడి సైదిరెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ హైదరాబాద్ ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్ తదితరులు ఉన్నారు.

నేడు సీఎంతో భేటీ..
రేపు జనగామలో చేరిక

పొన్నాల లక్ష్మయ్య సీఎం కేసీఆర్‌తో ఆదివారం భేటీ కానున్నారు. ఈ నెల 16న జనగామలో నిర్వహించే బహిరంగలో సభలో కేసీఆర్ సమక్షంలో పొన్నాల లక్ష్మయ్య గులాబీ కండువా కప్పుకోనున్నారు. హైదరాబాద్ నుంచి సీఎం కేసీఆర్‌తో కలిసి పొన్నాల హెలికాప్టర్‌లో జనగామకు వెళ్లే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.

కేటీఆర్‌కు హార్వర్డ్ ఆహ్వానం

హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 18న జరగనున్న ఇండియా కాన్ఫరెన్స్ 21వ సదస్సులో ఫైర్‌చాట్‌లో మాట్లాడేందుకు మంత్రి కే తారకరామారావుకు ఆహ్వానం అందింది. 'ఇండియా రైజింగ్-బిజినెస్, ఎకానమీ, కల్చర్' థీమ్‌పై మాట్లాడాలని వర్సిటీ ఆయనను ఆహ్వానించింది. 'తెలంగాణ సాధించిన అభివృద్ధిలో మీ ప్రభావవంతమైన నాయకత్వం, తెలంగాణను పెట్టుబడులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా నిలబెట్టడం మాకు గొప్ప ప్రేరణగా నిలుస్తున్నది' అని ఆహ్వానంలో పేర్కొన్నది. హార్వర్డ్ వర్సిటీ నిర్వహించే ఇండియా కాన్ఫరెన్స్ అమెరికా విద్యార్థులు నిర్వహించే అతిపెద్ద కార్యక్రమాల్లో ఒకటి. ఇందులో విద్యార్థులు, వ్యాపార ప్రముఖులు, విధాన నిపుణులు సహా 1,000 మంది ప్రవాస భారతీయులు పాల్గొంటారు. గతంలో అజీమ్ ప్రేమ్‌జీ, అమర్త్య సేన్, అనామికాఖన్నా సహా పలువురు మంత్రులు, వ్యాపార ప్రముఖులు, విద్యావేత్తలు, సాంస్కృతిక దిగ్గజాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హార్వర్డ్ వర్సిటీ ఆహ్వానంపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రగతిశీల విధానాలను చాటిచెప్పేందుకు, వివిధ రంగాల్లో రాష్ట్రం అందిస్తున్న అవకాశాలను ప్రపంచానికి తెలిపేందుకు ఈ సదస్సు గొప్ప వేదిక కానున్నదని పేర్కొన్నారు.

ప్రేమ విఫలం వల్లే ప్రవళిక ఆత్మహత్య

- ప్రియుడికి మరొకరితో నిశ్చితార్థం
- మనస్తాపంతోనే బలవన్మరణం
- ఆమె ఏ గ్రూప్ పరీక్షా రాయలేదు
- 15 రోజుల క్రితమే హైదరాబాద్‌కు
- పరారీలో ప్రియుడు.. అరెస్టు చేస్తాం
- నిరసనకారులను రెచ్చగొట్టిన వారిపైనా కేసులు పెడతాం
- హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వరరావు వెల్లడి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ వెంకటేశ్వర రావు

చిక్కడపల్లి, అక్టోబర్ 14: ప్రేమ విఫలమవటంతోనే మర్రి ప్రవళిక ఆత్మహత్యకు పాల్పడిందని హైదరాబాద్ సెంట్రల్‌జోన్ డీసీపీ వెంకటేశ్వరరావు వెల్లడించారు. ప్రవళిక ఇప్పటివరకు ఎలాంటి పోటీ పరీక్ష రాయలేదని, కోచింగ్ కోసం 15 రోజుల క్రితమే హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌కు వచ్చిందని స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రవళిక ఆత్మహత్యకు సంబంధించి మీడియాతో కేసు వివరాలను తెలియజేశారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజిపల్లికి చెందిన మర్రి ప్రవళిక (23) స్థానికంగా ఉన్న గీతాంజలి కాలేజీలో బీఎస్సీ కెమిస్ట్రీ పూర్తి చేసిందని, గ్రూప్స్ ప్రిపరేషన్ కోసం 15 రోజుల క్రితమే అశోక్‌నగర్‌కు వచ్చి, ఓ గర్ల్స్ హాస్టల్‌లో చేరినట్టు డీసీపీ వివరించారు. హాస్టల్‌లో ప్రవళిక తన రూమ్‌మేట్స్, ఇతరులతో పెద్దగా మాట్లాడేది కాదని, ఎప్పుడూ మూడీగా ఉండేదని ఆమె రూమ్‌మేట్స్ శ్రుతి, సంధ్య చెప్పినట్టు తెలిపారు. శుక్రవారం రాత్రి శ్రుతి, సంధ్య తినేందుకు బయటికి వెళ్లగానే ప్రవళిక గది తలుపులు వేసుకున్నదని, భోజనం తర్వాత వారిద్దరు వచ్చి తలుపు తట్టగా ఎంతకీ తెరవలేదని వెల్లడించారు. దీంతో విషయాన్ని హాస్టల్ సిబ్బంది, ఇతర విద్యార్థులకు చెప్పి తలుపులు పగులగొట్టి చూసేసరికి ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని కనిపించిందని వివరించారు. రాత్రి 8.40 గంటల సమయంలో తమకు సమాచారం అందిన వెంటనే ఘటనాస్థలికి చేరుకొని, గదిని పరిశీలించగా సూసైడ్ నోట్, లవ్‌లెటర్ లభించిందని, ఆ లెటర్ ప్రవళిక రాసినట్టుగానే ఉన్నదని తెలిపారు. ఆమె రాసిన సూసైడ్ నోట్‌లో పోటీ పరీక్షల విషయాన్ని ప్రస్తావించలేదని స్పష్టం చేశారు. దర్యాప్తులో భాగంగా సూసైడ్‌నోట్, లవ్‌లెటర్, సెల్‌ఫోన్ సీజ్ చేసి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని వివరించారు.

ఫోన్ చాట్ ఆధారంగా..

ప్రవళిక మొబైల్‌ను పరిశీలించగా.. ఆమె చేసిన చాటింగ్, ఆమె గదిలో లభించిన లవ్ లెటర్ ఆధారంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి మండలానికి చెందిన శివరామ్ రాథోడ్ అనే యువకుడితో ప్రవళిక ప్రేమలో ఉన్నట్టు ప్రాథమిక నిర్ధారణకు వచ్చామని డీసీపీ తెలిపారు. ప్రవళికను కాదని మరో యువతితో అతడు నిశ్చితార్థం చేసుకున్నట్టు తమ దర్యాప్తులో తేలిందని వివరించారు. ఆ నేపథ్యంలోనే ఆమె మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్టు ప్రాథమికంగా నిర్ధారించామని వెల్లడించారు. అంతేకాకుండా ప్రవళిక, శివరామ్ శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో అశోక్‌నగర్‌లోని బాలాజీదర్శన్‌లో టిఫిన్ చేసిన సీసీ పుటేజీ సైతం సేకరించినట్టు పేర్కొన్నారు.

ప్రేమ విషయం తల్లిదండ్రులకూ తెలుసు

ప్రేమ వ్యవహారం ప్రవళిక తల్లిదండ్రులు లింగయ్య, విజయకు కూడా తెలుసని, గతంలో ఈ విషయమై ప్రవళిక, శివరామ్‌ను ఆమె తల్లిదండ్రులు హెచ్చరించినట్టు డీసీపీ తెలిపారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చాక తదుపరి విచారణ జరిపి ప్రియుడు శివరామ్‌పై కేసు నమోదు చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం శివరామ్ పరారీలో ఉన్నాడని, వీలైనంత త్వరగా అదుపులో తీసుకుంటామని స్పష్టంచేశారు.

అభ్యర్థులను రెచ్చగొట్టిన రాజకీయ నాయకులు

గ్రూప్-2 వాయిదా పడటానికి, ప్రవళిక ఆత్మహత్యకు సంబంధమే లేదని డీసీపీ స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి ఆత్మహత్య విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున ఘటనాస్థలికి చేరుకొని అసత్య ప్రసంగాలు చేశారని తెలిపారు. పోటీ పరీక్షల అభ్యర్థులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారని, వదంతులు పుట్టించి అభ్యర్థులను రెచ్చగొట్టి, నిరసనలకు దిగారని వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలిస్తుంటే నిరసనకారులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగిందని వివరించారు. రాత్రి 1 గంటల ప్రాంతంలో నిరసనకారులు పోలీసులపై రాళ్లు రువ్వారని, ఈ దాడుల్లో సైఫాబాద్ ఏసీపీ ఏసీపీ కేవీఆర్ సత్యనారాయణ, ఎస్సై తరుణ్‌కు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. ఘటనకు బాధ్యులైన విద్యార్థులు, రాజకీయ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకొంటామని స్పష్టం చేశారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ రవికుమార్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి పాల్గొన్నారు.

రేవంత్ ఆవేదన బూటకం

- కాంగ్రెస్ ఆందోళన నాటకం
- ప్రవళిక ఆత్మహత్య విచారకరం
- ఏ తల్లిదండ్రులకూ ఇలాంటి పరిస్థితి రాకూడదు
- గ్రూప్-2 వాయిదా వేయాలని రేవంత్‌రెడ్డి, శ్రీధర్‌బాబు డిమాండ్ చేయలేదా ?
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫైర్

హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): శవాల మీద పేలాలు ఏరుకోవడం కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండపడ్డారు. ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు. ఏ తల్లిదండ్రులకూ ఇలాంటి పరిస్థితి రాకూడదని బాధపడ్డారు. ప్రవళిక ఆత్మహత్యపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన ట్వీట్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. హత్య చేసిన వాళ్లే ఓదార్చుతున్నట్టు రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి ఉన్నదని విమర్శించారు. రేవంత్ ఆవేదన బూటకం, కాంగ్రెస్ ఆందోళన నాటకం అని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మేము బతుకమ్మ చేస్తాం. బాధను కూడా పంచుకుంటాం. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కించపరచడం కాంగ్రెస్‌కు మాత్రమే సాధ్యం' అని ట్వీట్ చేశారు. ఆడబిడ్డ ఆత్మహత్య చేసుకుంటే సానుభూతి వ్యక్తం చేయడం పోయి రాజకీయం చేయడం కాంగ్రెస్ విధానమా? అని ప్రశ్నించారు. నోటిఫికేషన్లకు మోకాలడ్డుతూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నదే కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. తెలంగాణలో ఏ ఒక్క ఉద్యోగానికి నోటిఫికేషన్ జారీ అయినా దానిని అడ్డుకోవడానికి కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కుట్రలను బద్దలు కొట్టి లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌ది అని స్పష్టం చేశారు. గ్రూప్- 2 పరీక్షను వాయిదా వేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీధర్‌బాబు అసెంబ్లీలో డిమాండ్ చేయడం, రేవంత్‌రెడ్డి ట్వీట్‌లో చేయడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

శవాల మీద రాజకీయం సిగ్గుచేటు!

- పరీక్షల వాయిదాపై ధర్నాలు చేసిందెవరు?
- టీఎస్‌పీఎస్సీ ఆఫీస్‌ను ముట్టడించిందెవరు?
- ఓట్ల కోసం విపక్షాల శవ రాజకీయం దారుణం
- విపక్షాల తీరుపై రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): టీఎస్‌పీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని ధర్నాలు చేసిందెవరు? టీఎస్‌పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించిందెవరు? అని తెలంగాణ రెడ్కో చైర్మన్ వై సతీశ్‌రెడ్డి ప్రశ్నించారు. పరీక్షలు వాయిదా వేయాలని కథనాలు ప్రసారం చేసిన మీడియా ఎవరిది? ఇప్పుడు ఎన్నికలున్నాయని పరీక్షలు రద్దు చేస్తే దానిని కూడా సర్కారుకు ఆపాదించి రాజకీయం చేస్తున్నదెవరు? అంటూ శనివారం ఒక ప్రకటనలో నిలదీశారు. తమ బిడ్డ చావుని రాజకీయం చేయొద్దని ప్రవళిక తల్లిదండ్రులు వేడుకున్నా.. వారి కన్నీరు చూసి కూడా విపక్షాలు నీచమైన రాజకీయాలను ఆపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పార్టీని మించి మరో పార్టీ నాయకుడు ఏదో ఘనకార్యం చేసినట్టు అక్కడకు చేరి రాత్రం తా డ్రామా నడిపించారని, పసిబిడ్డల శవాల మీద రాజకీయం సిగ్గుచేటని ఫైరయ్యారు. శవం కనబడగానే రాబంధుల్లా వాలిపోవడం ప్రతిపక్షాలకు వెన్నతో పెట్టిన విద్య అని సతీశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధం వేగంగా వ్యాప్తి చెందొచ్చుగాక.. నిజం నిలకడ మీద తెలుస్తుందని తెలిపారు.

కరీంనగర్‌లో రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మున్నూరుకాపు నాయకులు

బషీర్‌బాగ్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీసీ సంఘాల నేతలు

రేవంత్‌పై భగ్గుమన్న మున్నూరుకాపులు

- సమాజానికి క్షమాపణ చెప్పు
- చర్యలు తీసుకోకుంటే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తాం
- మున్నూరుకాపు నేతల హెచ్చరిక
- రేవంత్ దిష్టిబొమ్మల దహనం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: అగ్రకుల దురహంకారం, డబ్బు మదంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలను అవమానించడం, కించపరిచేలా మాట్లాడటం పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి అలవాటుగా మారిందని మున్నూరుకాపులు, బీసీ సంఘాల నేతలు ఆగ్రహించారు. ఖబడ్దార్ రేవంత్ అని హెచ్చరించారు. శనివారం పొన్నాల లక్ష్మయ్యపై రేవంత్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మున్నూరుకాపులు, బీసీ సంఘాల నేతలు భగ్గుమన్నారు. పలుచోట్ల రేవంత్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. మున్నూరుకాపు సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎక్కడికక్కడ అడ్డుకుంటామని, కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనపై చర్యలు తీసుకోకపోతే ఆ పార్టీకి ఎన్నికల్లో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. పొన్నాల లక్ష్మయ్యపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ మున్నూరుకాపు సంఘం నేతలు కరీంనగర్, మంచిర్యాల, ఖమ్మంలో, హైదరాబాద్‌లో బీసీ సంఘం నేతలు.. రేవంత్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఓటుకు నోటు కేసులో డబ్బులు పంచుతూ దొరికిన దొంగ రేవంత్ అని మండిపడ్డారు. పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయలేదని, కేవలం బీసీలకు అన్యాయం జరుగుతున్నదని, పార్టీలో గౌరవం దక్కడం లేదని ఆవేదనతో రాజీనామా చేస్తే.. వారించాల్సింది పోయి రేవంత్ అహంకారంతో మాట్లాడారని ధ్వజమెత్తారు. పదవుల కోసం రేవంత్ దేనికైనా ఒడిగడుతాడని దుయ్యబట్టారు. రేవంత్ బీసీ నాయకులను అణగదొక్కుతున్నారని, పార్టీ నుంచి వెళ్లిపోయేలా చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ తన హోదాను మర్చిపోయి పొన్నాలపై అహంకార భావంతో మాట్లాడటం దారుణమని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు మండిపడ్డారు. కరీంనగర్‌లో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, నాయకులు కర్ర శేఖర్, సంతోష్ పటేల్, రవి, మల్లేశం, సునీల్, మారుతి, మంచిర్యాలలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు నల్ల శంకర్, గౌరవాధ్యక్షుడు గొంగళ్ల శంకర్, నాయకులు గాదె సత్యం, బొలిశెట్టి రాజలింగు, తోట తిరుపతి, సీపతి శ్రీనివాస్, పానగంటి శ్రీనివాస్, తూముల వెంకటరామయ్య, ప్రభాకర్, అగ్గరవి, ఎడ్ల శంకర్, ఖమ్మంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు, నాయకులు పుట్టం పురుషోత్తం, స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ విజయకుమార్, జాబి శెట్టి శ్రీనివాసరావు, రాపర్తి శరత్, పొన్నం వెంకటేశ్వరావు, పారా ఉదయ్‌కుమార్, హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కులకచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రంగౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్ కుర్మ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేశ్‌యాదవ్, ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, గూడూరు భాస్కర్, నాగరాజ్‌గౌడ్, నరసింహ నాయక్, శ్యామల, ఇంద్రం రజక తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ అహంకారం వీడాలి

- భాష మార్చుకుంటే మంచిది
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, అక్టోబరు 14 (నమస్తే తెలంగాణ): టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ తన భాషను మార్చుకుంటే మంచిదని, బీసీ, ఎస్సీ, ఎస్టీలను కించపర్చేలా మాట్లాడితే ఊరుకునేది లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. అగ్రకులాలు, సామాజిక వర్గానికి చెందిన వారు పార్టీ మారితే చడిచప్పుడు చేయని ఆయన, బీసీల విషయంలో అందుకు విరుద్ధంగా మాట్లాడటం ఏమిటని ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. పొన్నాలపై ఆయన చేసిన వ్యాఖ్యలను బీసీలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని చెప్పారు. గతంలో బీసీ కులాలను వృత్తుల పేరుతో కించపరిచారని, నిన్నగాక మొన్న మందకృష్ణ మాదిగపై చిల్లరగా మాట్లాడరని, నేడు పొన్నాలను ఘోరంగా అవమానించి రాజీనామాలు చేసేలా చేశారని పేర్కొన్నారు. రాహుల్ బీసీల గురించి సానుకూలంగా మాట్లాడుతుంటే, గల్లీలో రేవంత్ అవమానిస్తున్నారని, రేవంత్ వైఖరి కాంగ్రెస్ పార్టీకే నష్టమని ఆయన చెప్పారు.

రేవంత్.. నువ్వెంత? నీ బతుకెంత?

- నువ్వొక బ్రోకర్.. 420 చీటర్
- పైసలకు అమ్ముడుబోయేటోడివి
- మంత్రి కేటీఆర్ అమెరికాలో పెద్ద కంపెనీ సీఈవోగా పనిచేశారు
- పొన్నాలను బీఆర్ఎస్‌లోకి స్వాగతిస్తున్నాం
- పీసీసీ చీఫ్‌పై మంత్రి ఎర్రబెల్లి ఫైర్

జనగామ, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): 'గోడలపై పేర్లు రాసెటోడివి.. ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేసినోడివి.. నువ్వొక బ్రోకర్.. చీటర్.. పైసలకు అమ్ముడుబోయే క్యారెక్టర్‌లెస్ గాడివి.. నువ్వెంత? నీ బతుకెంత? అమెరికాలో పెద్ద కంపెనీకి సీఈవో పనిచేసిన కేటీఆర్‌ను పట్టుకొని అడ్డగోలుగా మాట్లాడుతావా?' అంటూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌పై పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఆయన జనగామలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, రాజయ్య, జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. 'తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అట్టర్ ఫ్లాప్ అవుతుంది.. డబ్బులకు టికెట్లు అమ్ముకుంటున్నారు' అని సొంత పార్టీ వారే అంటున్నారని తెలిపారు. రేవంత్‌రెడ్డి డబ్బులకు అమ్ముడుపోయి.. అసెంబ్లీ అభ్యర్థుల టికెట్లను ఫర్‌సేల్‌కు పెట్టి ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. 'నీ లాగా మాకు రోత మాటలు రావు.. నువ్వు తిమ్మిని బమ్మి చేస్తావ్.. గోడలకు పెయింటింగ్ వేసేటోడివి.. నువ్వు, నీ బతుకు గురించి ఆలోచించు. నీ కుటుంబమేంది? నీ బతుకేంది?' అని మంత్రి ఎర్రబెల్లి భగ్గుమన్నారు. 'ఏడాదికో పార్టీ మారే బతుకు నీది.. కొడంగల్‌లో చిత్తుగా ఓడిపోయినోడివి.. బ్రోకర్ మాటలెందుకు.. దమ్ముంటే రంగారెడ్డి జిల్లాలో పోటీచేసి గెలువు' అని సవాల్ విసిరారు. రేవంత్ రాగానే కాంగ్రెస్ పని ఖతమైపోయిందని, పార్టీ గ్రాఫ్ ఘోరంగా పడిపోయిందని, 15న బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో తెలంగాణలో ఆ పార్టీ తుడిచిపెట్టుకు పోతుంది' అని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదని, పక్క రాష్ట్రాల్లో 6 గ్యారెంటీలు ఇయ్యని వారు, ఇక్కడ ఇస్తామంటే ఎట్ల నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. ఒకప్పుడు గిరిజన గూడాలను గ్రామ పంచాయతీలు చేస్తామని, రిజర్వేషన్లు పెంచుతామని చెప్పిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఏ ఒక్కటి చేయలేదని గుర్తుచేశారు.

పొన్నాలను స్వాగతిస్తున్నాం..

> పొన్నాల లక్ష్మయ్య సీనియర్ నాయకుడని, ఆయన జనగామకు ఎంతో సేవ చేశారని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. పొన్నాలను పార్టీలోకి స్వాగతిస్తున్నామని చెప్పారు. ఐదు పార్టీలు మార్చిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి వచ్చి పొన్నాల లాంటి సీనియర్ నేతను తిట్టడం సిగ్గుచేటని అన్నారు. టీ పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రాజకీయ విలువలను దిగజారుస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నాల 40 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని, 10 ఏండ్ల కష్టకాలంలోనూ పార్టీని నమ్ముకొని పనిచేసిన చరిత్ర ఆయనదని కొనియాడారు. 'నువ్వు పార్టీలోకి మధ్యలో వచ్చావ్. దందాలు చేసినోడివి.. రెండుసార్లు ఓడిపోతే మళ్లీ టికెట్ తీసుకోలేదా? పొన్నాల అడిగితే తప్పేంటి' అని ప్రశ్నించారు.

రేవంత్ సారీ చెప్పాలి

- బీసీలను అవమానించిన కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని హెచ్చరిక
- రేవంత్ కాంగ్రెస్‌లోనే పుట్టారా? అని నిలదీసిన బీసీ వర్గాలు
- వయసుకన్నా విలువ ఇవ్వరా? రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): రేవంత్ కాంగ్రెస్‌లోనే రాజకీయ జన్మ త్తారా? అనేక పార్టీలు మారిన రేవంత్.. కాంగ్రెస్ నుంచి ఇతర నేతలు వెళ్లిపోయినప్పుడు ఇలా ఎందుకు స్పందించలేదు? బీసీ లంటే రేవంత్‌కు ఇంత చులకనా? అంటూ రేవంత్‌రెడ్డిపై రాష్ట్రంలోని బీసీ వర్గాలు ప్రశ్నల కొడవళ్లు విసురుతున్నారు. పొన్నాల లక్ష్మయ్యను ఉద్దేశించి రేవంత్ చేసిన వ్యాఖ్యలు బీసీలను తీవ్ర ఆగ్రహానికి గురిచేశాయి. రేవంత్, కాంగ్రెస్ పార్టీ బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని బీసీలు హెచ్చరించారు. రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా దాదాపు అన్ని జిల్లాల్లో బీసీ వర్గాలు భగ్గుమన్నాయి. కాంగ్రెస్ పార్టీలోని బీసీ నేతలు సైతం భగ్గుమన్నారు. రేవంత్ వ్యాఖ్యలు అగ్రకుల దురహంకారానికి నిదర్శమని పలు బీసీ సంఘాలు నిరసన వ్యక్తంచేశాయి. రేవంత్ వ్యాఖ్యలు వెనక్కితీసుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని, క్షమాపణ చెప్పకపోతే అడ్డుకొని తీరుతామని అల్టిమేటం జారీ చేశాయి.

రేవంత్ కాంగ్రెస్‌లోనే రాజకీయ జన్మెత్తారా?

పార్టీలు మారటంపై రేవంత్ మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని బీసీ సంఘాలు మండిపడుతున్నాయి. ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ, ఇప్పుడు కాంగ్రెస్ ఇలా తన రాజకీయ అవసరాల కోసం దేశంలోని దాదాపు అన్ని రాజకీయ పార్టీల్లో చేరిన రేవంత్.. పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మరో పార్టీలో చేరేందుకు నిర్ణయించుకోవడం తప్పేలా అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రేవంత్ పార్టీలు మారొచ్చుకానీ, ఇతరులు మారకూడదా? అని నిలదీస్తున్నాయి.

బీసీలంటే రేవంత్‌కు చిన్నచూపెందుకు?

రేవంత్‌రెడ్డికి మొదటి నుంచీ బీసీలంటే గిట్టదని బీసీ సంఘాల నేతలు విమర్శించారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడు అయినప్పటి నుంచి తమకు పార్టీలో గౌరవం ఇవ్వడం లేదని గాంధీభవన్ సాక్షిగా పలువురు బీసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసిన సందర్భాలూ ఉన్నాయి. బీసీలను అణచివేయడమే రేవంత్ ఎజెండా అని కాంగ్రెస్‌లోని బీసీ నేతలు మండిపడుతున్నారు. పార్టీ కోసం కష్టపడి, పార్టీని నిలబెట్టిన బీసీ నేతలు తమ జీవితాలను ధార పోస్తే.. రేవంత్ తన అగ్రకుల ఆధిపత్యంతో బీసీలను అణచివేస్తున్నారని, వారం పది రోజులుగా ఆ పార్టీ